# పెద్దల సబ్బాతుబడి పాఠములు

# పరలోకము మరియు భూమి ఐక్యపర్చబడెను ఫిలిప్పీయులకు మరియు కొలొస్సయులకు వ్రాసిన పత్రికలలో యేసును గూర్చి నేర్చుకొనుడి

## మొదటి త్రైమాసం-2026



**జనవరి, ఫిబ్రవరి, మార్చి -2026**


గ్రంథకర్త

**క్లింటన్ వాహ్ లెన్**

అనువాదం

**చింతా ప్రకాష్**

# విషయ సూచిక

1. కష్టసమయములలో కూడా దేవుడు మనకు తోడుగా ఉన్నాడు......................
డిశంబరు 27-జనవరి 2

2. ప్రార్థించుటకు మరియు కృతజ్ఞతలు చెల్లించుటకు కారణములు....... జనవరి 3-9

3. జీవము మరియు మరణము .................................................. జనవరి 10-16

4. సమాధానము కలుగజేయు ఆత్మ మరియు గర్వములేని హృదయము ..................
జనవరి 17-23

5. రాత్రివేళ ప్రకాశించు నక్షత్రములు ......................................... జనవరి 24-30

6. మనము రక్షింపబడుటకు యేసునందు మాత్రమే నమ్మకముంచాలి .........
జనవరి 31-ఫిబ్రవరి 6

7. పరలోకమునందు దేవుని యొక్క కుటుంబ సభ్యుడు......................... ఫిబ్రవరి 7-13

8. ప్రతి విషయములోను యేసే మొదటివాడు మరియు అతిముఖ్యుడు.............
ఫిబ్రవరి14-20

9. దేవుడు మనలను అంగీకరించి నిరీక్షణను కలుగజేయును....,......................
ఫిబ్రవరి 21-27

10. యేసునందు పరిపూర్ణమగును..................................... ఫిబ్రవరి 28-మార్చి 6

11. యేసుతో జీవించుట ...................................................................మార్చి 7-13

12. ఒకరితో ఒకరు జీవించుట........................................................ మార్చి 14-20

13. దేవుడు నీవేమి చేయవలెనని కోరుచున్నాడో దానిని చేయుట ........... మార్చి 21-27

## సంపాదక వర్గము

| | | |
|---|---|---|
| సంపాదకుడు | : | **క్లింటన్ వాహ్‌లెన్** |
| | | **సొరయ స్కిడ్ వీలర్** |
| సహ సంపాదకుడు | : | **మార్జి ఇంగ్లీష్, ఎస్తేర్ దాస్, విల్యం ఫాగల్** |
| ప్రచురణకర్త | : | **లియో అలెగ్జాండర్ గ్రీవ్** |
| కళ మరియు కూర్పు | : | **లార్స్ జెస్టినన్** |
| పసిఫిక్ ప్రెస్ కో-ఆర్డినేటర్ | : | **మిగుఎల్‌వాల్డినియా** |
| ఎలెన్ జి వైట్ ఎస్టేట్ | : | **డ్వేయిన్ ఎస్ మాండ్** |

పెద్దల సబ్బాతుబడి బైబిలు అధ్యయన దర్శిని సెవెంతు-డె ఎడ్వెంటిస్టు జనరల్ కాన్ఫరెన్సు వారి ఆధ్వర్యమున తయారు చేయబడింది. ప్రపంచ వ్యాప్తంగా నున్న సబ్బాతుబడి మాన్యుస్క్రిప్ట్ ఇవాల్యుయేషన్ కమిటీ సభ్యులు కన్‌సల్టింగు సంపాదకులుగా వ్యవహరిస్తారు. అందువలన గ్రంథకర్త ఉద్దేశాలు, తలంపులు పూర్తిగా అధ్యయానికి రావు.

సులభంగా అవగాహన కొరకు సిద్ధపర్చబడిన ఈ పెద్దల సబ్బాతుబడి పాఠములు త్రీ ఏంజిల్స్ డెఫ్ మినిస్ట్రీస్, పోస్టుబాక్సు 1946, గ్రీన్‌బెల్ట్, ఎం.డి.20768 వారి సహకారముతో సిద్ధపర్చబడినవి.

సంపాదక కార్యాలయము

**12501 ఓల్డ్ కొలంబియా పైక్**

**సిల్వర్ స్ప్రింగ్, మేరీలాండు-2094**

వెబ్‌సైట్: http:./www.absg.adventist.org

సెవెంత్-డె ఎడ్వంటిస్టు తెలుగు సంఘాలకు వారి యాజమాన్యం తరఫున పంపిణీ నిమిత్తం ఈస్టు సెంట్రల్ ఇండియా యూనియన్ ఆఫ్ యస్.డి.ఎ. హైదరాబాద్, సబ్బాతుబడి శాఖ డైరెక్టర్ **పాస్టరు ఉదయ్ చంద్ర** గారి ద్వారా ముద్రించబడిన పెద్దల సబ్బాతుబడి పాఠాలు.

ఫోన్ : 040-23200079, 23201832

**డి.టి.పి, ముద్రణ :**

వంశీ గ్రాఫిక్స్ & ప్రింటర్స్, విజయవాడ.

# పరిశుద్ధ సబ్బాతుబడి కార్యక్రమము

**మొత్తము 90 నిమిషాల కార్యక్రమము ఉ।। 9.30 నుండి 11 గం।।ల వరకు**

10 నిమిషాలు ప్రార్థన చేసి, 4 లేక 5 కీర్తనలు పాడించవలెను

| సమయము | కార్యక్రమము | సూచనలు | పాల్గొనే వారి పేరు |
|---|---|---|---|
| 2 నిమిషాలు | మౌన ప్రార్థన | | వేదిక మీద యున్నవారు |
| 3 నిమిషాలు | ఆహ్వానము | (ఆహ్వానించువారి పేరు) | .............................. |
| 3 నిమిషాలు | ప్రారంభ కీర్తన | (నెంబరు, పాట పేరు) | .............................. |
| 2 నిమిషాలు | వేద పఠనము | (చదువు వారి పేరు) | .............................. |
| 2 నిమిషాలు | ప్రారంభ ప్రార్థన | (చేయువారి పేరు) | .............................. |
| 15 నిమిషాలు | సాక్ష్యం, నేచర్ టాక్ | (చెప్పవారి పేరు) | .............................. |
| 3 నిమిషాలు | ప్రత్యేక కీర్తన | (పాడువారి పేరు) | .............................. |
| 10 నిమిషాలు | మిషన్ పొలపు వార్తలు | (చదువువారి పేరు) | .............................. |
| 3 నిమిషాలు | ప్రత్యేక పాట | (పాడువారి పేరు) | .............................. |
| 30 నిమిషాలు | సబ్బాతుబడి పాఠము | (చెప్పవారి పేరు) | .............................. |
| 3 నిమిషాలు | సబ్బాతుబడి కానుకలు, కీర్తన | | .............................. |
| 2 నిమిషాలు | కానుకల ప్రార్థన | (చేయువారి పేరు) | .............................. |
| 3 నిమిషాలు | ముగింపు కీర్తన, ప్రార్థన | (చేయువారి పేరు) | .............................. |

**సూచనలు :**

1. సభ్యులందరూ వారమంత సబ్బాతుబడి పాఠమును చదివి, అర్థము కాని విషయములను అడిగి తెలుసుకొనవలెను.
2. హాజరు తీసుకొని, ప్రార్థనతో ప్రారంభించి, క్లుప్తముగా అర్ధగంటలో పాఠమును బోధించి, ప్రార్థనతో ముగించవలెను.
3. పై కార్యక్రమమును సబ్బాతుబడి నాయకులు నడిపించవలెను.
4. సబ్బాతుబడి కానుకలను సబ్బాతుబడి ట్రెజరర్ లెక్కించి, క్రింద వ్రాయవలెను.

| | | | |
|---|---|---|---|
| తేది : ------------- | మొదటి వారము | రూ।। | ------------- |
| తేది : ------------- | రెండవ వారము | రూ।। | ------------- |
| తేది : ------------- | మూడవ వారము | రూ।। | ------------- |
| తేది : ------------- | నాల్గవ వారము | రూ।। | ------------- |

ట్రెజరర్ ........................................................ పాస్టరు ..............................................

## ఉపోద్ఘాతం :
## పరలోకము మరియు భూమి జత చేయబడెను

**ఫిలిప్పీయులకు మరియు కొలొస్సయులకు వ్రాసిన పత్రికలలో యేసును గూర్చి నేర్చుకొనుడి.**

నీవు చేసిన అతి కష్టమైన పనిని గూర్చి ఆలోచించుము. ఎందువలన ఆ పని అంతకష్టమనిపించినది? నీవు చేయగలిగిన దానికన్నా ఎక్కువ పనిని నీ యొద్ద నుండి దానికి సంబంధించిన మనుష్యులు ఆశించుచున్నారా? నీకు అప్పగించిన ఆ పని చేయుటకు నీకు సరిపడినంత సమయము వున్నదా? ఆ పని యందు నీకు ఆసక్తి లేదా? నీతో కలిసి పనిచేసే వారితో నీకు మంచి సంబంధాలున్నవా? లేక ఆ పనిలో విజయవంతుడవు కాలేవు అనే ఆలోచన నిన్ను వేధిస్తున్నదా?

పాపులను రక్షించుటకు దేవుని యొక్క ప్రణాళికను గూర్చి ఆలోచించు. దేవుని యొక్క ఈ ప్రణాళిక పరలోకములోను మరియు భూమిమీద మనుష్యులందరిని ఒకటిగా జతచేయును. అది సాధ్యమయ్యే పనేనా? మానవులముగా ఆ పనిని మనము చేయలేము. కాని దేవుడు చేయగలడు. యేసు పరలోకానికి తిరిగి వెళ్ళకపూర్వము యేసు, ఆయనను వెంబడించే వారికి చాలా కష్టమైన పనిని అప్పగించెను. "కాబట్టి మీరు వెళ్ళి సమస్త జనులను శిష్యులనుగా చేయుడి. తండ్రి యొక్కయు కుమారుని యొక్కయు, పరిశుద్ధాత్మ యొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మమిచ్చుచు, నేను మీకు ఏయే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి. ఇదిగో నేను యుగసమాప్తి వరకు సదాకాలము మీతో కూడ ఉన్నానని వారితో చెప్పెను" (మత్తయి 28:19,20)

దేవుని గూర్చి బోధించమని యేసు పౌలును యూదేతరుల యొద్దకు (అన్యజనాంగముల యొద్దకు) పంపించెను. పౌలుతో యేసు ఈ విధముగా చెప్పెను.

"నీవు నన్ను చూచియున్న సంగతిని గూర్చియు నేను నీకు కనబడబోవు సంగతిని గూర్చియు, నిన్ను పరిచారకునిగాను, సాక్షినిగాను నియమించుటకై కనబడియున్నాను. నీవు లేచి నీ పాదములు మోపి నిలువుము. నేను ఈ ప్రజల వలనను అన్యజనుల వలనను హాని కలుగకుండ నిన్ను కాపాడెదను. వారు చీకటిలో నుండి వెలుగులోనికిని, సాతాను అధికారమునుండి దేవుని వైపునకు తిరిగి నాయందలి విశ్వాసముచేత పాపక్షమాపణను, పరిశుద్ధ పరచబడిన వారిలో స్వాస్థ్యమును పొందునట్లు వారి కన్నులు తెరచుటకై నేను నిన్ను వారి యొద్దకు పంపెదనని చెప్పెను" (అపో.కా. 26:18).

కొంతమంది వారి స్వజనులకు కాకుండా, ఇతరులకు యేసును గూర్చి బోధించుటకు ఇష్టపడరు. అయితే యేసు చేసిన కార్యములను జ్ఞాపకము చేసుకున్నట్లయితే, ఆయన ఈవిధముగా చెప్పెను. "నేను మీకు ఏయే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి, ఇదిగో నేను యుగసమాప్తి వరకు సదాకాలము మీతో కూడ ఉన్నానని వారితో చెప్పెను (మత్తయి 28:20). పౌలుతో యేసు ఇట్లా చెప్పెను. "నీవు నన్ను చూచియున్న సంగతిని గూర్చియు, నేను నీకు కనబడబోవు సంగతిని గూర్చియు నిన్ను పరిచారకునిగాను, సాక్షినిగాను నియమించుటకై కనబడియున్నాను" (అపో.కా. 26:16).

ఏ మానవుడు చేయలేని పనిని యేసు మనకు అప్పగించియున్నాడు. మనము ఆయన మీద ఆధారపడినచో మానవులమైనను ఆ పనిచేయుటకు సాధ్యమగును. యేసు మనకు అప్పగించిన పనిని చేయుటకు మనకు బలమును శక్తిని అనుగ్రహించకుండా ఆ పనిని చేయమని మనలను ఆయన అడగడు. "మనము దేవునితో కలిసి పనిచేస్తే, తన శక్తిని మనకిస్తాడు. ఆయనిచ్చే బలముతోనే ఆయన అప్పగించిన పనిని చేయగల్గుదుము. దేవుడిచ్చిన ఆజ్ఞలన్నియు వాగ్దానములే" ఎలెన్ జి వైట్, క్రీస్తు ఉపమాన పాఠములు పుట 333.

కొలొస్సయులకు పౌలు తన పత్రికను వ్రాసిన సమయానికి భూమి మీద ఉన్న ప్రతి మనిషి శుభవార్తను గూర్చి అప్పటికే తెలిసికొన్నాడు. (కొలొస్స 1:23) అయితే వినిన ప్రతివారు ఆ సువార్తను అంగీకరించలేదు. ఈ సందర్భముగా యేసు తన శిష్యులకు (మత్తయి 28:18–20), పౌలుకు ఇచ్చిన ఆజ్ఞను జ్ఞాపకముంచుకోవాలి. శుభవార్తను వినిన ప్రతి మనిషి ఆయనను వెంబడిస్తాడని కూడా యేసు వాగ్దానము చేయలేదు. యేసు ఇలా చెప్పెను. "మరియు ఈ రాజ్యసువార్త సకల జనములకు సాక్ష్యార్థమై లోకమందంతటను ప్రకటింపబడును. అటు తరువాత అంతము వచ్చును" (మత్తయి 24:14) యేసును గూర్చిన శుభవార్త ఏవిధముగా ఒక సాక్ష్యము వలె ఉన్నది? ఆ పని ఏవిధంగా సంభవిస్తుంది?

ఈ త్రిమాసములో ఆ ప్రశ్నలకు జవాబులను కనుగొనబోవుచున్నాము. పౌలు ఫిలిప్పీయులకు, కొలొస్సయులకు వ్రాసిన పత్రికలను అధ్యయనము చేయబోవుచున్నాము. ఈ రెండు పత్రికలు అనేక విషయాలలో ఒకేమాదిరిగా ఉంటాయి. రెండు పత్రికలు యేసును చూపిస్తాయి. మనుష్యులను పరలోకములోను మరియు భూమిమీద కేవలం యేసు మాత్రమే జతచేయగలడు. ఒక నిచ్చెన భూమిమీద నిలువబడియుండెను. దాని కొన ఆకాశమునంటెను. ఈ దృశ్యమును యాకోబు తన కలలో చూచెను (ఆదికాం. 28:12) ఆది 28:12ను యోహాను 1:51తో పోల్చుడి. నిచ్చెన యేసుకు సాదృశ్యముగా ఉన్నది. మనుష్య కుమారుడుగా, యేసు మన పాపములనుండి రక్షించును దేవుని కుమారుడుగా యేసు దేవుని యొద్దకు వెళ్ళి పాపమును జయించుటకు మనకు సహాయము ను సంపాదించిపెట్టును.

మనము పౌలు యొక్క పత్రికలను చదువుచుండగా, సహాయకుడుగాను, రక్షకునిగాను యేసుని చూడగలుగుదుము. పౌలు చెప్పిన విషయాలను బట్టి యేసుని దేవునిగా చూడగలము. మనలను రక్షించునిమిత్తము యేసు భూమి మీదకు వచ్చినపుడు ఆయన ఏమి విడిచిపెట్టి వచ్చెనో నేర్చుకొందుము. పౌలు స్థాపించిన క్రైస్తవ సంఘములో ఏర్పడిన సమస్యలను పరిష్కరించాలని ఆయన చేసిన ప్రయత్నములవలన జైలు పాలైనట్లు చూస్తున్నాము. (ఫిలిప్పీలోని క్రైస్తవ సంఘము) పౌలు ఎన్నడు దర్శించని వేరొక క్రైస్తవ సంఘములో ఏర్పడిన సమస్యలను పరిష్కరించుటకు ఆయన ప్రయత్నించుటను చూడబోవుచున్నాము (కొలొస్సయులోని సంఘము) పౌలు తన జీవితకాలములో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్రైస్తవ సంఘములతో అనేక విధములుగా సంబంధములను కలిగియుండెను. పౌలు రోమా జైలులో బంధింపబడినప్పటికి ఆయా క్రైస్తవ సంఘాలతో ఆయనకున్న బాంధవ్యమునుబట్టి వారు ఎదుర్కొనే సమస్యలను పరిష్కరించుటకు జైలులోనుండే ప్రయత్నించేవాడు. ఆయనకు బహు తక్కువ సమయమున్నదని పౌలుకు తెలుసు అందుచేత సంఘము దేవుని మరియు ఇతర సంఘములతో సన్నిహిత బాంధవ్యము కలిగి యుండుటకు పౌలు అనేక విషయాలలో వాటికి సహాయపడెను. నేటి దేవుని క్రైస్తవ సంఘము పరలోకముతో ఏవిధముగా జతచేయబడి యుండాలో పౌలు చూపించాడు. అటు తరువాత మనము దేవునితో కలిసి ప్రకటన 14లో మనకు ఇవ్వబడిన పనిని అనగా "త్రి దూత వర్తమానములను" ఈ లోకానికి ప్రకటించగలుగుదుము.

ఈ త్రిమాసపు సబ్బాతుబడి పాఠముల గ్రంథకర్త క్లింటన్ వాహ్‌లెన్, పిహెచ్‌డి, జనరల్ కాన్ఫరెన్సు నిర్వహించు బైబిలు పరిశోధన సంస్థ కొరకు పనిచేయుచున్నారు. వాహ్‌లెన్ గారు నూతన నిబంధనను గూర్చి, బైబిలును ఏవిధముగా పఠించాలి. మరియు ఎడ్వంటిస్టు క్రైస్తవ సంఘ చరిత్రను గూర్చి వ్రాస్తూ ఉంటారు. డా. వాహ్‌లెన్ గారు జర్మనీ, న్యూజిలాండ్ రష్యా, యునైటెడ్ కింగ్డమ్ మరియు ఫిలిప్పిన్సు దేశాలలో జీవిస్తూ సువార్త పరిచర్య చేశారు. ఆయన మరియు భార్య 'జీనా' ఈ కుటుంబమునకు ఎదిగిన ఇద్దరుపిల్లలు, కోడలు మరియు ఇద్దరు మనుమలు ఉన్నారు.

1వ పాఠం డిశంబరు 27-జనవరి 2

# కష్టసమయములలో కూడా దేవుడు మనకు తోడుగా ఉన్నాడు

## సబ్బాతు మధ్యాహ్నము డిశంబరు 27

**ఈ వారమునకు చదువ వలసిన వాక్యాలు : ఎఫెసి 3:1; 2కొరింథి 4:7-12; అపొ.కా. 9:16; ఫిలోమోను 1:15,16; ఫిలిప్పీ 1:1-3.**

**కంఠతవచనం : "ఎల్లప్పుడును ప్రభువునందు ఆనందించుడి. మరల చెప్పుదును ఆనందించుడి" (ఫిలిప్పి 4:4).**

ఒక సెవెంతు– డే ఎడ్వెంటిస్టు పాదిరిగారు ఆయన చేయని నేరమును బట్టి, పోలీసులు ఆయనను బంధించి సుమారు రెండు సంవత్సరముల కాలము పాటు జైలుకు పంపించారు. మొదట ఆ పాదిరిగారు చాలా కలవరము చెంది విచారముతో జైలు జీవితాన్ని గడపడం ప్రారంభించారు. ఇటువంటి చెడ్డ విషయము నాకు సంభవించునట్లు దేవుడు ఎందుకు అనుమతించాడు? నన్ను గూర్చి దేవుడు జాగ్రత్త తీసుకొనుటలేదా? అని తనలో తాను బాధపడ్డాడు. అయితే మనుష్యులను రక్షించు నిమిత్తము దేవుడు తనను జైలుకు పంపినట్లు త్వరలోనే ఆయన అర్ధము చేసుకున్నాడు. జైలులో ఉన్న ఇతర ఖైదీలు మరియు అనేకమంది పనివారు క్రొత్తగా జైలుకు వచ్చిన ఆ మనిషి పాదిరిగారని తెలుసుకొని, వారికి దేవుని వాక్యము బోధించమని అడిగారు. వెంటనే ఆ పాదిరి యేసును గూర్చిన శుభవార్తను బోధించెను. అదే సమయములో ఆ పాదిరి జైలులో ఉన్న వారికి బైబిలుకు సంబంధించిన పుస్తకాలు కూడా పంచి పెట్టెను. కొన్ని దినములైన తరువాత జైలులో ఉన్న కొంతమంది ఖైదీలకు బాప్తిస్మమిచ్చి ప్రభురాత్రి భోజన సంస్కారమును కూడా నిర్వహించెను. తరువాత ఆ పాదిరిగారు ఈ విధంగా చెప్పారు. "కొన్నిదినాలు జైలు జీవితము గడుపుట నాకు చాలా కష్టమనిపించినది. అదే సమయములో నేను ఎంతో సంతోషించాను. దేవుడు నా ప్రార్ధనలకు జవాబునివ్వడమును నేను చూచాను".

పౌలు మరియు సీల ఏదో నేరము చేసారని ఆ పట్టణ ప్రజలు భావించారు. అయితే వీరిరువురు ఏ నేరము చేయలేదు. వారు కూడా జైలులో బంధింపబడిరి. వారి కాళ్ళకు బొండ వేసి బిగించిరి. (అపో.కా. 16:24). జైలులో ఉండగా పౌలు ఫిలిప్పీ మరియు కొలొస్సయి పట్టణాలలో ఉన్న క్రైస్తవ సంఘములకు పత్రిక వ్రాసెను (ఫిలిప్పీ 1:7; కొలస్స 4:3).

పౌలు చెరసాలలో ఉండగా ఏమి సంభవించినదో ఈ వారము మనము చదవబోవుచున్నాము. పౌలు జైలులో అనుభవించిన వేదన తన జీవితములో దేవుని యొక్క

ప్రణాళిక ఏమిటో అర్ధము చేసుకొనుటకు సహాయపడెను. కష్టసమయములలో దేవుని పరిచర్య ఏవిధముగా చేయాలో నేర్చుకొనుటకు పౌలు యొక్క మాదిరి మనకు సహాయపడును గాక.

–జనవరి 3, సబ్బాతు దినమున ఈవారమునకు ఏర్పాటు చేయబడిన పాఠమును అధ్యయనము చేయుటకు సిద్ధపడుడి.

**ఆదివారం** **డిశంబరు 28**

**పౌలు : యేసు కొరకు జైలులో బంధింపబడిన ఒక మనుష్యులు : ఎఫెసి3:1**

పౌలు జైలులో ఉండగా ఫిలిప్పీయులకు, కొలొస్సయులకు పత్రికలు వ్రాయుట వలన వాటిని జైలు పత్రికలు అని కూడా పిలిచేవారు. (జైలులో ఉండగా పౌలు ఎఫెసీయులకు మరియు ఫిలోమోనుకు కూడా పత్రికలు వ్రాసెను) క్రీశ 60–62లో పౌలు రోమునందుండగా ఫిలిప్పీయులకు, కొలొస్సయులకు పత్రికలు వ్రాసినట్లు అనేకమంది బైబిలు పండితులు నమ్ముచున్నారు (అపొ.కా. 28:16).

**ఎఫెసి 3:1 మరియు ఫిలోమోను 1 చదువుడి. పౌలు జైలులో గడిపిన సమయమును గూర్చి ఏమి చెప్పెను?**

యేసుకు పరిచర్య చేయు నిమిత్తము పౌలు తన జీవితమంతా వెచ్చించెను. పౌలు జైలులో ఉండాలని దేవుని చిత్తమైన యెడల, దానికి పౌలు సిద్ధముగానే ఉన్నాడు. తాను జైలుకు వెళ్ళక పూర్వము అనేక ప్రాంతాలలో ఆయన ప్రయాణించి వాక్యమును ప్రకటించెను. క్రైస్తవ సంఘాలను స్థాపించి దేవుని పని కొరకు సేవకులను తర్ఫీదు చేసెను. ఇటువంటి పనిచేసిన తరువాత ఇప్పుడు జైలులో గడుపుట కొంత ఆశ్చర్యమునకు గురైయుంటాడు. "నేను జైలులో ఎందుకున్నాను? నేను స్వేచ్ఛగా ఉన్నట్లయితే దేవుని కొరకు ఇంకా ఎంతో గంభీరమైన పరిచర్య చేసేవాడనుగదా!" అని పౌలు తలంచి యుండవచ్చును. తరువాత రెండవసారి మరలా పౌలు జైలు కెళ్ళాడు. ఆ జైలులో ఉండగా ఆయన 2వ తిమోతి పత్రికను వ్రాసెను. ఆవిధముగా నూతన నిబంధనలోని ఐదు పుస్తకములను పౌలు చెరసాలలో ఉండి వ్రాసెను.

పౌలు ఏ పట్టణ జైలులో ఉన్నాడో ఆ పట్టణము యొక్క పేరును చెప్పలేదు. ఎఫెసి లేక కైసరియా పట్టణము జైలులో ఉండి యుండవచ్చునని బైబిలు పండితులు ఊహించుచున్నారు. మొదట పౌలు ఒక ప్రత్యేక రాజభవనమును గూర్చి మాట్లాడెను. ఆ స్థలము ప్రత్యేకించి ఆ ప్రాంతీయ గవర్నరుకు చెందినదై యుండవచ్చు. యెరూషలేములో ఉన్న రాజభవనమునకు యేసును తీర్పు తీర్చుటకు తీసుకువెళ్ళిరి. అక్కడ పిలాతు యేసుకు తీర్పు తీర్చెను. (మత్తయి 27:27; యోహాను 18:33). జైలు కలిగిన వేరొక రాజగృహము కైసరులో ఉన్నది. ఆ జైలులో పౌలును బంధించిరి. (అపొ.కా. 23:35) ఒక స్థలమును

గూర్చి "రాజ నివాసము" అనే మాటను పౌలు వాడలేదు. స్థలము అనే మాటను సామాన్య ప్రజలకు సంబంధించినదిగా పౌలు ఉపయోగించెను. వారందరు కూడా "రాజ గృహమునకు" కాపలాదారులుగా ఉన్న వారు నివసించే ప్రదేశాన్ని స్థలమని పౌలు పిలిచెను. సుమారు 9000 మంది ఉన్నారు. వారు యేసుని గూర్చి తెలుసుకున్నారు (ఫిలిప్పి 1:13).

ఈ కాపలాదారులు రోము సైన్యములో మంచి యుద్ధనైపుణ్యము గలవారు. రోము రాజును సంరక్షించే బాధ్యతతో పాటు, జైలులో ఉన్న ఖైదీలను కూడా కాపలాకాసేవారు. రెండవది "రాజగృహములో ఉన్న క్రైస్తవులకు పౌలు తన వందనములను తెలియజేసెను" (ఫిలిప్పి 4:22) అందుచేత ఈ ఫిలిప్పీ పత్రిక వ్రాసె సమయములో రోము జైలులో ఉన్నాడని ధృవీకరించవచ్చును. రాజ గృహములో పనిచేయుచున్న ప్రజలతో పౌలు సమయము దొరికినప్పుడెల్లా మాట్లాడుతూ ఉండేవాడు.

**సోమవారం** **డిశంబరు 29**

## సంకెళ్ళలో పౌలు (2కొరింథి 4:7-12)

పౌలు మాసిదోనియాలో ఉండగా అనేక మారులు జైలులో బంధించారు. 2కొరింథి 6:5; 2కొరింథీ 11:23; 2కొరింథి 7:5) మొదటిగా ఫిలిప్పీలో పౌలును జైలులో పెట్టారు (అపొ.కా.16:16-24) తరువాత చాలా తక్కువ సమయము యెరూషలేము జైలు నందుంచారు. పిదప కైసరు జైలులో బంధించారు.

వేరొకచోట "సంకెళ్ళతో బంధింపబడినప్పుడు" అని పౌలు మాట్లాడెను. ఆ గృహములో జీవిస్తుండగా ఒక సైనికునితో కలిపి పౌలుకు సంకెళ్ళు వేసారు.

ఆ సైనికుడు ప్రత్యేక దళమునకు చెందిన సైనిక గుంపులోని వాడు. వారు రోమా సైన్యములో మంచి పోరాటము చేయగల యోధులు. క్రీ॥శ॥ 300లో ఇగ్నాషియస్ అనే క్రైస్తవుని, రోమా సైనికునితో కలిపి సంకెళ్ళు వేసిరి. ఆ సైనికులు క్రూరమృగమువలె ప్రవర్తించేవారని ఇగ్నాషియస్ చెప్పెను. ఆ సైనికులతో మంచిగా ప్రవర్తించిన వారితో మరింత క్రూరంగా ప్రవర్తించేవారు" -మైఖేల్ డబ్ల్యు హోమ్సు, సంపాదికుడు అపోస్తలిక్ ఫాదర్సు (గ్రాండు రాపిడ్స్, ఎమ్.ఐ : బేకర్ అకాడిమిక్ 2007) పుట 231; దీనిని బట్టి జైలు జీవితము చాలా దుర్భరమని అర్ధమగుచున్నది.

**ఇటువంటి కష్టసమయములను ధైర్యముగా ఎదుర్కొనుటకు పౌలుకు ఏమి సహాయపడెను? (2కొరింథి 4:7-12ను జవాబు కొరకు చదువుడి).**

కష్టాలు ఎదురైనపుడు, పౌలు ఎల్లపుడు విశ్వాసము మరియు నిరీక్షణ కలిగియుండెడివాడు. బలముగా కష్టాలను ఎదుర్కొనుటకు అతని నిరీక్షణ మరియు విశ్వాసము అతనిని ధైర్యపరచి బలముగా నిలబడుటకు సహాయపడేవి. శ్రమలను ఎదుర్కొనలేక నిరీక్షణను

కోల్పోయే విధముగా సాతానుడు తన శక్తినంతటిని ప్రయోగించేవాడు. అయితే దేవుడు ఎల్లపుడు తనకు తోడుగా ఉన్నాడని పౌలుకు తెలుసు.

**కష్ట సమయాలలో బలముగా నిలబడుటకు ఏ ఆత్మీయ దీవెనలు పౌలుకు సహాయపడేవి? 2కొరింథి 6:3-7 జవాబు కొరకు చదువుడి.**

తరచుగా మనము గతకాలములో చేసిన తప్పులను జ్ఞాపకము చేసుకుంటాము. మనము బలహీనులమని మనకు తెలుసు. చుట్టూ ఉన్న పరిసరాలలో జరుగుచున్న భయంకరమైన విషయాలను చూచినప్పుడు, నిరాశ చెంది మనకు భవిష్యత్తు లేదనిపిస్తుంది. ఇటువంటి సమయాలలోనే విజయము కొరకు దేవుడనుగ్రహించిన వరములను జ్ఞాపకము చేసుకొనాలి. ఆ వరములలో అతిప్రాముఖ్యమైనది "బైబిలు". దుర్మార్గము లేక పాపమునకు వ్యతిరేకముగా పోరాడి ఏవిధముగా విజయమును సాధించవచ్చునో బైబిలు మనకు బోధించుచున్నది. బైబిలుతో పాటు దేవుడు మనకు పరిశుద్ధాత్మ సహాయము కూడా అనుగ్రహించాడు. రక్షకుని పోలిన జీవితము జీవించుటకు పరిశుద్ధాత్మ సహాయపడును. పరిశుద్ధాత్మ మన హృదయమును శుద్ధి చేసి పరిశుద్ధ పరచును. దేవుని పోలిన హృదయమువలె మన హృదయములు మార్పు చెందునట్లు పరిశుద్ధాత్మ మనకు సహాయపడును. హృదయములో దాగియున్న పాపము, దుర్మార్గముపై పోరాటము చేయుటకు సహాయపడునట్లు యేసు తన ఆత్మను మనకు అనుగ్రహించెను. దేవుని యొక్క పవిత్రమైన జీవితము ఆయన ప్రేమతో దేవుని క్రైస్తవ సంఘము నింపబడే విధముగా పరిశుద్ధాత్మ సహాయపడును" -ఎలెన్ జి వైట్, యుగయుగాల అభీష్టము, పుట 671.

**మంగళవారం** **డిశంబరు 30**

## ఫిలిప్పీలో పౌలు (అపొ.కా. 9:16)

పౌలు యొక్క రెండవ సువార్త యాత్ర సమయములో పౌలు బృందముతో తిమోతి చేరెను. అటు తరువాత తక్కువ సమయములోనే చిన్న ఆసియా ప్రాంతము దాటి వెళ్ళకూడదని పౌలును ఆత్మ అడ్డుకొనెను (అపొ.కా. 16:6) చిన్న ఆసియా అనగా నేటి నవీన టర్కీ దేశమును సూచిస్తుంది. ఆ రాత్రి పౌలుకు ఒక కలవచ్చెను. ఆ కలలో మాసిదోనియా నుండి వచ్చి మాకు సహాయము చేయుము (అపొ.కా. 16:9). వెంటనే పౌలు మరియు ఆయన బృందము త్రోయనుండి ఓడలో ప్రయాణమై వెళ్లిపోయారు. పౌలు బృందములో సీల, తిమోతి మరియు లూకా ఉన్నారు. త్రోయలో లూకా వారితో కలిసి ప్రయాణించిరి (అపొ.కా. 16:11) సముద్ర మార్గమున పౌలు మరియు ఆయన బృందము ప్రయాణించి గ్రీసులో ఉన్న ఒక పట్టణమునకు చేరుకున్నారు. అయితే అక్కడ వారు సువార్తను ప్రకటించలేదు. అటు తరువాత పౌలు యొక్క బృందము ఫిలిప్పీకి వెళ్ళారు.

మాసిదోనియా ప్రాంతములో ఫిలిప్పీ పట్టణము ప్రాముఖ్యమైనది (అపొ.కా. 16:12) రోమా సామ్రాజ్యములో ఫిలిప్పీ నగరమునకు గౌరవ ప్రథమైన స్థానమున్నది. ఫిలిప్పీ పట్టణములో నివసించే ప్రజలు ఓటు హక్కు కలిగియున్నారు. వారు సొంత భూమిని కూడా కలిగి ఉండవచ్చును. అదే విధముగా ఇటలీలో జీవించుచున్న రోమా ప్రజలకు కూడా అటువంటి హక్కులే కలిగియున్నారు. ఫిలిప్పీయులు కొన్ని రకాలైన పన్నులను రోమా ప్రభుత్వమునకు చెల్లించనవసరములేదు. ఫిలిప్పీ పట్టణములో ఎవరు జన్మించినా అతడు లేక ఆమె రోమా పౌరసత్వము పొందేవారు. ఇగ్నాషియే వెళ్ళే మార్గమునకు ఫిలిప్పీ నగరము ఒక ప్రాముఖ్యమైన విడిది నగరముగా ఉండెడిది. రోము నగరమును తూర్పుదేశములతో కలిపే మార్గము ఇగ్నేషియా నుండి ఆరంభమయ్యేది. అందుచేత పౌలు ఫిలిప్పీలో క్రైస్తవ సంఘమును స్థాపించాలని కోరుకున్నాడు. అలా స్థాపించినచో కేంద్రము నుండి ఆ పట్టణమునకు అన్నివైపులా ఉన్న పరిసరాలకు శుభవార్తను చాటే అవకాశముంటుందని పౌలు యొక్క ఉద్దేశము. అంఫీపోలీస్, అపొలినియా, థెస్సలోనిక మరియు బెరియా మొ॥ పట్టణాలు ఫిలిప్పీ నగరానికి సమీపముగా ఉన్నవి (అపొ.కా. 17:1,10 చదువుడి).

పౌలు జీవించిన ఫిలిప్పీ నగర ప్రజలు లాటిన్ భాషను మాట్లాడేవారు. అయితే వ్యాపారము మరియు బజారులలోను, ఫిలిప్పీ చుట్టు ప్రక్కలున్న పట్టణ ప్రాంతములలో గ్రీకు భాషలో మాట్లాడేవారు. పౌలు అతని బృందము వారు నది యొద్దున ప్రార్థన కూటములకు ఏవిధముగా సమావేశమయ్యే వారో లూకా మనకు వివరించాడు. లూదియా అనే స్త్రీ ఇంట ఆమెతో కలిసి పనిచేసే ఇతర పనివారు క్రైస్తవులుగా మారిపోయారు. (అపొ.కా. 16:13-15) లూదియా వ్యాపారము చేసే స్త్రీ. ఆమె ఊదారంగు వస్త్రములను ఊదారంగు పొడిని అమ్మెడిది. పౌలు చేయుచున్న దేవుని పనిని లూదియా తన ద్రవ్యమును వెచ్చించుట ద్వారా ప్రోత్సహించినది. పౌలు సీలలు ఫిలిప్పీ నగరములో నివసించినపుడు కొంతకాలము జైలులో జీవించారు. వారు జైలులో ఉన్న సమయములోనే జైలు అధికారి మరియు అతని కుటుంబము మొత్తము క్రైస్తవులుగా మారారు.

క్రైస్తవ సంఘమునకు ఫిలిప్పీ పట్టణము చాలా ప్రాముఖ్యము. ఆ సంఘము దేవుని ప్రజలు ఐరోపాలో శుభవార్తను బోధించేవిధంగా సహాయపడి ప్రోత్సహించినది. అవును పౌలు మరియు అతని బృందము వారు చూపిన విశ్వాసమును బట్టి కొన్ని శ్రమలను ఫిలిప్పీ నగరములో అనుభవించారు. అయితే దేవుడు మన శ్రమలను ఉపయోగించుకొని శుభవార్తతో మనుష్యుల హృదయాలను తట్టి లేపును.

**అపొ.కా. 9:16 చదువుడి. పౌలు యొక్క శ్రమలను అర్థము చేసుకొనుటకు ఈ వాక్యము ఎట్లు సహాయపడుతుంది? మనకెట్లు సహాయపడును?**

బుధవారం డిశంబరు 31

## పౌలు మరియు కొలొస్సయి పట్టణము (ఫిలోమోను 1:15-16)

పౌలు కొలొస్సయి పట్టణాన్ని దర్శించినట్లు బైబిలు చెప్పుటలేదు. అయితే అక్కడ ఎపఫ్రా జీవించినట్లు మనకు తెలుసు. (కొలొస్స 4:12) కొలస్సయి పట్టణములో యేసును గూర్చిన శుభవార్తను ప్రకటించిన వారిలో ఎపఫ్రా మొదటివాడు. (కొలొస్స 1:7) ఎపఫ్రా ఏవిధముగా క్రైస్తవుడుగా మారాడు? ఆ విషయము మనకు తెలియదు. ఒకవేళ పౌలు కొలస్సయి పట్టణానికి దగ్గరలో ఉన్న ఎఫెసి పట్టణమందు క్రీ॥శ॥ 50 మధ్యలో శుభవార్తను ప్రకటించినపుడు ఎపఫ్రా అక్కడ క్రైస్తవుడుగా మారియుండవచ్చును. పౌలు యొక్క సువార్త పరిచర్యవలన ఆసియాలో ఉన్న ప్రతియూదుడు. గ్రీకు దేశస్తులు ప్రభువును గూర్చి వాక్యమును వినియున్నారు (అపొ.కా. 19:10తో అపొ.కా. 20:31ని పోల్చి చదువుడి).

ప్రకటన గ్రంథము కూడా ఆసియా అంతటిలో దేవునిని వెంబడించిన వారు శుభవార్తను ఇతరులతో పంచుకునేవారని చెప్పుచున్నది. (ప్రకటన 1:4) శుభవార్తను ప్రకటించడంలో వారు విజయవంతులగుటకు కారణమేమిటి? పౌలు శుభవార్తను బోధించుటవలన అది అనేక ప్రాంతాలకు వ్యాపించింది. వర్తమానమును ఎఫెసులోని ప్రజలు విని అంగీకరించిరి. చిన్న ఆసియాలో ఎఫెసు పట్టణము చాలా పేరుగాంచినది. ఆ పట్టణానికి పెద్ద ఓడ రేవు కలదు. ఎపఫ్రా, ఎఫెసీ పట్టణములో పౌలు యేసును గూర్చి బోధించుచుండగా విన్నాడు. అటుతరువాత అతడు పౌలుకు సహపనివారిలో ఒకడుగా పనిచేసాడు. కొంతకాలము తరువాత ఎపఫ్రా కొలొస్సయిలో ఉన్న తన సొంత గృహానికి తిరిగి వెళ్ళి యేసును గూర్చి ప్రకటించెను. కొలొస్సయి పట్టణము లవొదికయ పట్టణానికి ఆగ్నేయ దిక్కులో తొమ్మిదిమైళ్ళు (15 కి॥మీటర్ల) దూరంలో ఉన్నది. శాస్త్రజ్ఞులు ఇప్పుడు కొలొస్సయి పట్టణ ప్రాంతములో త్రవ్వకాలను ప్రారంభించారు. అందుచేత ఇప్పటికిప్పుడు కొలొస్సయి పట్టణమును గూర్చి పూర్తి వివరాలు మనకు అంతగా తెలియవు. అయితే ఇక్కడ సుమారు 10 వేలమంది యూదులు నివసించినట్లు మనకు తెలుసు. ఆ పట్టణములో క్రీస్తును గూర్చిన శుభవార్త ప్రకటించుటకు క్రైస్తవులు చాలా కష్టాలను ఎదుర్కొనెను. ఫిలోమోను అనే మరో క్రైస్తవుడు కొలొస్సయి పట్టణములో జీవించాడు. బహుశ ఎపఫ్రా క్రైస్తవుడైన సమయములోనే ఫిలోమోను కూడా మతమును అంగీకరించి క్రైస్తవుడుగా మారియుంటాడు.

**ఫిలోమోను 1:15,16 చదువుడి. కొలొస్సయి 4:9 కూడా చదువుడి. ఒనేసిముకు ఏమి చేయమని పౌలు ఫిలోమోనును అడిగెను?**

రోమా చట్టము ప్రకారము పౌలు ఒనేసిమును తిరిగి ఫిలోమోను యొద్దకు పంపవలసి యున్నది. అయితే ఒనేసిము యెడల దయ చూపించమని పౌలు ఫిలోమోనును అడిగెను.

ఒనేసిము ఒక బానిస. అయితే అతడు యేసునందు తన సహోదరునిగా పరిగణించమని ఫిలేమోనును పౌలు అడిగెను. (ఫిలేమోను 1:16).

**బానిసత్వము దుర్మార్గమైన చర్యయే. ఒనేసిముకు స్వేచ్ఛను అనుగ్రహించమని పౌలు ఫిలేమోనును అడిగియుండవలసినదని ఊహించుకో. అమెరికా దేశములో బానిసత్వము నేరము కాదనే చట్టము అమలులో ఉన్న దినాలలో ఎలెన్ జి వైట్ క్రైస్తవ సంఘ సభ్యులకు పారిపోయిన బానిసలకు సంబంధించిన చట్టమును అనగా పారిపోయిన బానిసను తిరిగి యజమానికి అప్పగించాలనే చట్టాన్ని గౌరవించవద్దని చెప్పెను. అందుచే పౌలు ఫిలేమోనుకు బానిస అయిన ఒనేసిము విషయములో ఇచ్చిన సలహా ఏవిధంగా వివరించగలము?**

**గురువారం** **జనవరి 01**

## ఫిలిప్పీ మరియు కొలొస్సయులో వున్న క్రైస్తవ సంఘాలు (ఫిలిప్పీ1:1-3)

**ఫిలిప్పీ 1:1-3 మరియు కొలొస్సి 1:1,2 చదువుడి. కొలొస్స మరియు ఫిలిప్పీ సంఘములను గూర్చి బైబిలు ఏమి బోధిస్తుంది? ఈ సమాచారము ఎందువలన అంత ప్రాముఖ్యమైనది?**

పౌలు వ్రాసిన పత్రికలలో తరచుగా క్రైస్తవులను 'పరిశుద్ధులు' అని సంబోధిస్తూ వందనములు తెలియజేసేవాడు. క్రైస్తవ సంఘములోనికి వారు బాప్తిస్మము పొందారు గనుక క్రైస్తవ సభ్యులను పౌలు ఆవిధముగా సంబోధించేవాడు. మారుమనస్సు పొందినవారు, వారి యొక్క పాత జీవితమునుండి వేరుపడి దేవునియొక్క ప్రత్యేక ప్రజలుగా ఒక నూతన జీవితమును అనుసరించి జీవిస్తున్నారని బాప్తిస్మము చూపించుచున్నది. పాతనిబంధన కాలములో దేవుడు ఇశ్రాయేలీయులను తన ప్రత్యేక జనాంగముగా ఏర్పరచుకొనెను. వారు దేవునిచేత ప్రత్యేకించబడిన జనాంగమని తెలియపర్చుటకు వారిలోని ప్రతి మగవాడు గురుతుగా సున్నతి చేయించుకొనవలెనని దేవుడు ఆజ్ఞాపించెను. సున్నతి పొందడమనగా పురుషాంగమునకు చివర ఉన్న గోప్యాంగ చర్మమును త్రుంచివేయుట లేక కోసివేయుట అని అర్ధము. ఈ గురుతు ఇశ్రాయేలీయులు ఇతర జనాంగములనుండి వేరుచేయబడినవారని, వారు దేవునికి చెందినవారని తెలియజేయుచున్నది. వారిని తన స్వకీయ సంపాద్యమగునట్లు దేవుడు చేసుకొనెను. వారు దేవునికి పరిశుద్ధ జనముగా ఉండాలని కోరెను (నిర్గమ 19:5,6ను 1 పేతురు 2:9,10తో పోల్చుడి). అదేవిధముగా క్రైస్తవులు కూడా పరిశుద్ధులుగా ఉండాలని దేవుడు కోరుచున్నాడు. మనము దేవునికి చెందినవారమని బాప్తిస్మము చూపించుచున్నది. ఫిలిప్పీ మరియు కొలొస్సయు పట్టణాలలో ఉన్న క్రైస్తవులను పౌలు తన పత్రికలలో ఏవిధముగా సంబోధించెనో పోల్చి చూడుడి. ఫిలిప్పీ సంఘములో ఉన్న అధ్యక్షులకును, పరిచారకులకును పౌలు వ్రాయుచున్నాడు (ఫిలిప్పీ 1:1) కొలొస్సయులో ఉన్న పరిశు

ద్దులకు అనగా క్రీస్తు విశ్వాసులైన సహోదరులకు అని పౌలు వ్రాయుచున్నాడు. (కొలొస్సయ 1:2) విశ్వాసులు వారి క్రైస్తవ సంఘములో ప్రత్యేకమైన బాధ్యతలను నిర్వహించుచున్నారని మనకు అర్థమగుచున్నది. (ఎఫెసి 6:21; కొలొస్స 4:7; 1పేతురు 5:12 చదువుడి).

ఆవిధముగా పౌలు ఫిలిప్పీలో కొలొస్సయిలోను ఉన్న క్రైస్తవ సంఘములోని సభ్యులతోను, సంఘ నాయకులు దేవుని కొరకు చేసే పనిని గూర్చి వివరించబడెను (1తిమోతి 3:1-12; తీతు 1:5-9). సంఘములలో వేర్వేరు పనులు చేయుట ద్వారా, సంఘ పనిలో నాయకుల యొక్క పాత్ర ఆరంభము నుండి చాలా ప్రాముఖ్యమైనదని నేర్చుకొనుచున్నాము.

ఆయా ప్రాంతీయ సంఘాలలో పౌలు, తిమోతి, ఎపఫ్రా మరియు ఇతర క్రైస్తవ నాయకులు అనేకమంది నాయకులను తర్ఫీదు చేసెను. ఆ పని చాలా ప్రాముఖ్యమైనదని పౌలు తలంచెను. అలా తర్ఫీదు చేయబడిన నాయకులు పట్టణాలలో యేసును గూర్చిన శుభవార్తను ప్రకటించుటకు పౌలుకు సహాయపడిరి. ఎడ్వంటిస్టు క్రైస్తవ సంఘ తొలి మార్గ శోధకులు (పైనీర్సు) కూడా అదే మాదిరిని అనుసరించారు. పౌలు, ఫిలిప్పీ మరియు కొలొస్సయులు క్రైస్తవ సంఘము ఆ మాదిరిని అనుసరించిరి. (అపొ.కా. 6:1-6 మరియు అపొ.కా. 11:30 ఇతర పట్టణాలలో ఉన్న క్రైస్తవ సంఘాలలో నాయకులను తర్ఫీదు చేసే కార్యక్రమమును అనుసరించేవిధముగా యెరూషలేములోని క్రైస్తవ సంఘము ఒక మాదిరిని నెలకొల్పెను" -ఎలెన్ జివైట్, అపొస్తులుల కార్యములు, పుట 91.

**శుక్రవారం** **జనవరి 2**

## అదనపు అధ్యయనము

"నీవు రక్షింపబడుటకు దేవుడు నిన్ను ఎన్నిక చేసుకొనెను. నిన్ను పరిశుద్ధునిగా చేయాలని దేవుని ఉద్దేశమైయున్నది. బైబిలులోని సత్యమును నీవు నమ్ముట వలన అందులోని సత్యము నిన్ను పరిశుద్ధ పరచును. అందువలన స్థిరముగాను బలముగాను నిలువబడుము. నీవు దేవునికి విధేయత చూపించినచో నీ విశ్వాసమును బట్టి ఈ లోక ప్రజలు నీ మీద దాడి చేస్తారు. నిన్ను ఎవరైనా గాయపరిచిన యెడల వారి మీద నీవు కోపపడవద్దు. తిరిగి వారిని గాయపరచవద్దు. యేసునందు బలముగా నిలువబడు. నిన్ను గూర్చి ఇతరులు ఏమి అనుకున్నా నీవు బాధపడకు. వారు ఏమీ చేయాలనుకున్నారో దానిని చేయకుండా నీవు ఆపవద్దు. నీవు చేయవలసినదెల్లా, నీ హృదయములో నుండి గర్వమును తీసివేయవలెను. నీ పూర్ణబలముతోను, శక్తితోను, నీవు చేయవలసిన కార్యమును చేయుము. ఎటువంటి పరిస్థితులలోనైనా, చేయాల్సిన పనిని మానరాదు. ప్రభువునందు నీ నమ్మకమును ఉంచు. నీవు చేయవలసిన పని ఎంత ప్రాముఖ్యమైనదో నీకు తెలుసా? నీ జీవితములో ఈ ప్రశ్నకు

సరియైన జవాబు నీకు తెలియకపోవచ్చును. నిన్ను రక్షించుటకు దేవుడు తన కుమారుని అనుగ్రహించెను. దీనిని బట్టి నీ జీవితం చాలా విలువైనదని నీకు చూపించుచున్నది.

ప్రతి క్రైస్తవుడు కష్ట కాలములను ఎదుర్కొంటాడు. నీ హృదయములో యేసును స్థాపించుకొనకుండా లేక యేసువలె నీవు మార్పు చెందకుండా సాతానుడు ఎల్లపుడు నిన్ను ఆపివేయుటకు ప్రయత్నిస్తూనే ఉంటాడు. అయితే నీవు సిలువ వైపు చూడుము. అలా చూచినపుడు మనము విజయము సాధిస్తాము. యేసు మనకు ఈ వాగ్దానమును చేయుచున్నాడు. "నిన్ను నేను ఎన్నడూ విడువను; నేను ఎల్లపుడు నీతోనే ఉంటాను" (హెబ్రీ 13:5. "నేను మీకు ఏయే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి. ఇదిగో నేను యుగసమాప్తి వరకు సదాకాలము మీతో కూడా ఉన్నానని వారితో చెప్పెను. (మత్తయి 28:20)" ఎలెన్ జి వైట్, యౌవనస్తులకు ఉపదేశములు. నవంబరు 9,1899.

## చర్చించుకొనుటకు ప్రశ్నలు

1. అనేకసార్లు పౌలును జైలులో బంధించారు. ఆయన ఎటువంటి నేరము చేయలేదు. నీ యెడల ఇతరులు న్యాయముగా ప్రవర్తించని యెడల నీ మనోభావాలు ఏవిధముగా ఉంటాయి? అట్టి కష్ట సమయాల్లో బైబిలులోని ఏ వాగ్దానాలు నీకు సహాయపడును?
2. ఆరంభ క్రైస్తవ సంఘములో టెర్టూలియన్ అనే భక్తుడు నాయకుడుగా పనిచేసెను. రోమా ప్రభుత్వము వారు ఆదిమ క్రైస్తవులను హింసించి చంపినపుడు అతడు ఈవిధంగా చెప్పెను. "మీరు మమ్ములను ఎంత ఎక్కువ మందిని చంపితే అంత ఎక్కువ సంఖ్యలో వృద్ధి చెందుతాము" మా రక్తము విత్తనమును పోలియుండును. అదే సమయములో క్రైస్తవుల మీద దాడులు చేయుట వలన పనిని చేయుట కష్టమయింది. విశ్వాసమునిమిత్తము హింసించబడుచున్న క్రైస్తవులు ఏమి చేతురు?
3. పౌలు ఎన్ని శ్రమలు పొందెనో ఆలోచించుడి. ఇపుడు ఈ వారము కంఠత వచనము చదువుడి. "ఎల్లప్పుడు ఆనందించుట'" (ఫిలిప్పి 4:4) అర్థమేమిటి? ఆవిధముగా ఎట్లు చేయగలము? నీవు ప్రేమించినవారు మరణించినా, నీ ఉద్యోగము పోయినా, భరించరాని బాధను పొందినా ఏమి చేతువు? క్రైస్తవులుగా మనము ఎల్లపుడు ఆనందముగా గడుపుటకు ఏ కారణము చూపగలము?

❖❖❖

2వ పాఠం జనవరి 3-9

# ప్రార్థించుటకు మరియు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుటకు కారణములు

## సబ్బాతు మధ్యాహ్నము జనవరి 3

**ఈ వారమునకు చదువ వలసిన వచనములు : ఫిలిప్పీ 1:3-8; ఫిలిప్పీ 1:9-11; ఫిలిప్పీ 1:12-18; కొలొస్స 1:3-8; కొలొస్స 1:9-12.**

**కంఠతవచనం : "మీరు నాతో పాలివారై ఉండుట చూచి మీలో ఈ సత్క్రియ నారంభించినవాడు యేసుక్రీస్తు దినము వరకు దానిని కొనసాగించునని రూఢిగా నమ్ముచున్నాను. గనుక మీరు అందరినిమిత్తము నేను చేయు ప్రతి ప్రార్థనలో ఎల్లప్పుడును సంతోషముతో ప్రార్థన చేయుచు నేను మిమ్మును జ్ఞాపకము చేసికొనునప్పుడెల్లను నా దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాను" ఫిలిప్పీ 1:6)**

పౌలు ఆయా ప్రాంతీయ క్రైస్తవ సంఘములకు పత్రికలు వ్రాసేటప్పుడు అభినందనలు మరియు కృతజ్ఞతలు తెలుపుచూ ప్రశంసలతో ఆరంభించేవాడు. "మన తండ్రియైన దేవుడు మీకు నిరంతరము సహాయము చేయును గాక. ఆయన మీకు సమాధానమును అనుగ్రహించును గాక. మీ కొరకు ప్రార్థించేటప్పుడు మన ప్రభువైన యేసుక్రీస్తు యొక్క తండ్రియైన దేవునికి ఎల్లపుడు వందనములు తెలియజేయుచున్నాము" (కొలొస్స 1:2,3).

దేవునికి వందనస్తులమై యుండుటకు మనకు కూడా అనేక కారణములున్నవి. ఆయన మన యెడల చూపించే కృపను బట్టి దేవునికి వందనాలు తెలియపర్చుచున్నాము. దేవుని కృపతో మనకు కలిగిన ఆశ్చర్యకరమైన అనుభవమును పరలోకమందున్న దేవదూతలు సహితము అర్ధము చేసుకొనుటకు ప్రయత్నించలేవు. దేవుడు మనకు అనుగ్రహించిన సమాధానము, నిరీక్షణ మరియు ప్రేమను బట్టి ఆయనకు సదావందనస్తులమైయున్నాము.

మానవులముగా ఇతరులు మనకు చేసే కార్యములనుబట్టియు వారు చూపించే ఆదరణను బట్టియు మేము దేవునికి వందనములు చెల్లించుచున్నాము. తిరిగి వారికి మేము చేసే కార్యములను బట్టి వారును దేవునికి వందనస్తులై యుంటారని ఆశించుచున్నాము. తల్లిదండ్రులు వారి పిల్లలు దేవునిని ప్రేమిస్తారని వారి కొరకు ప్రార్థిస్తున్నారు. వారు కుటుంబములతో సంతోషముగా గడిపే సమయములను గూర్చి ఏదో ఒక దినమున వారి పిల్లలు కూడా దేవునికి వందనస్తులై యుంటారని తల్లిదండ్రులు ప్రార్థించుచున్నారు.

ఈ వారము మన సబ్బాతుబడి పాఠములో ఫిలిప్పీ మరియు కొలొస్సయులో ఉన్న క్రైస్తవ సంఘాలకు పౌలు వ్రాసిన పత్రికల యొక్క ఆరంభ మాటలను గూర్చి చదువుకొనబోవుచున్నాము. ఆ మాటలు ప్రార్థన పూర్వకమైన కృతజ్ఞతాస్తుతులతో

నిండియున్నవి. ఆ మాటలు మన ప్రార్థన జీవితము మరింత బలపడునట్లు ప్రోత్సహించునుగాక.

– జనవరి 10, సబ్బాతు దినమున ఈ వారమునకు ఏర్పాటు చేయబడిన సబ్బాతు బడి పాఠమును చదువుటకు సిద్ధపడుడి.

**ఆదివారం** **జనవరి 4**

## క్రైస్తవ సంఘములో సహవాసము (ఫిలిప్పీ 1:3-8)

ఫిలిప్పీ 1:3–8 చదువుడి. అటు తరువాత ఈ క్రింది ప్రశ్నలకు జవాబులివ్వండి. దేవునికి పౌలు దేని కొరకు వందనములు సమర్పించాడు? ఫిలిప్పీలో ఉన్న క్రైస్తవులలో నిరీక్షణ కలుగు నిమిత్తము వారికి పౌలు ఏమి చెప్పెను? పౌలు మాటలు నేడు మనకు కూడా ఎందువలన చాలా ప్రాముఖ్యమైనవిగా ఉన్నవి?

పౌలు జైలులో బంధింపబడియుండెను. ఫిలిప్పీలో ఉన్న క్రైస్తవులకు పౌలు కొన్ని వందల మైళ్ళ దూరములో ఉన్నాడు. పౌలును, ఫిలిప్పీలో ఉన్న క్రైస్తవులను దూరము వేరు చేసినను వారి యెడల పౌలు చాలా ప్రేమతో వారి క్షేమము కొరకు నిరంతరము ప్రార్థిస్తూనే ఉండేవాడు. పౌలు ఫిలిప్పీలోని క్రైస్తవ సంఘమును స్థాపించినవాడు గనుక వారి యెడల ఆయన హృదయము ప్రేమతో నిండియుండెడిది. అందువలననే వారిని గూర్చి పౌలు ఈవిధముగా చెప్పెను. "క్రీస్తు యొక్క దయారసమును బట్టి మీ అందరిమీద నేనెంత అపేక్ష కలిగియున్నానో దేవుడే నాకు సాక్షి" (ఫిలిప్పీ 1:8). వారి నిమిత్తము పౌలు దేవునికి వందనములు సమర్పించేవాడు. పౌలు యొక్క కృతజ్ఞత ప్రార్థన పరలోకములో యేసు మన కొరకు చేయుచున్న పనిని అర్థము చేసికొనుటకు మనకు సహాయపడును. యేసు మన ప్రధాన యాజకుడు. అనగా ఒక ఉన్నత మతాధికారియై యున్నాడు.

బైబిలు కాలములో ప్రధాన యాజకుడు తన రొమ్ము మీద న్యాయవిధాన పతకమును ధరించేవాడు. ఆ పతకము మీద 12 రత్నములను (రాళ్ళను) పొదగవలెను ఇశ్రాయేలీయుల 12 గోత్రములనుండి ఒక్కొక్క రాయి మీద ఒక్కొక్క గోత్రము పేరు చెక్కవలెను. .ఆవిధముగా ప్రధాన యాజకుడు ఇశ్రాయేలీయులు 12 గోత్రముల పేర్లను న్యాయవిధాన పతకముతో ధరింపవలెను. (నిర్గమ 28:29) అటు తరువాత ఇశ్రాయేలు గోత్రముల ప్రజలకు దేవునినుండి సహాయము కొరకు ప్రధాన యాజకుడు దేవుని యొద్దకు వెళ్ళేవాడు. యేసుక్రీస్తు మన ప్రధాన యాజకుడుగా తన ప్రజలందరి పేర్లను తన హృదయములో భద్రపరచుకొని మన కొరకు సహాయమును కోరుటకు తండ్రి యొద్దకు వెళ్ళుచున్నాడు.

పౌలు ఈవిధముగా చెప్పుచున్నాడు "నేను మిమ్మును జ్ఞాపకము చేసికొనినప్పుడెల్లను నా దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాను" (ఫిలిప్పీ 1:3). ఫిలిప్పీలో ఉన్న క్రైస్తవులతో పౌలు కలిగియున్న సన్నిహిత సహవాసమునందు ఆనందించిన విషయమును మనకు ఈ వాక్యము చూపించుచున్నది. యేసుతో కలిసి పౌలు శ్రమలను అనుభవించెను. (ఫిలిప్పీ

3:10) అదేవిధముగా ఫిలిప్పీ క్రైస్తవులు కూడా పౌలుతో శ్రమలను అనుభవించిరి. దేవునికి పరిచర్య చేయుచున్న పౌలును ఫిలిప్పి క్రైస్తవులు ఎంతగానో బలపర్చారు. (ఫిలిప్పీ 4:14,15) ఫిలిప్పీలోని క్రైస్తవులు యేసును నమ్మిన మొదటిదినము నుండి ఇప్పటివరకు పౌలుకు సహాయము చేయుచునే ఉన్నాడు (ఫిలిప్పీ 1:5) అందువలననే పౌలు వారినిమిత్తము దేవునికి వందనాలు సమర్పించేవాడు. "పౌలు వారి నిమిత్తము చేయు ప్రతి ప్రార్ధనలో ఎల్లప్పుడు సంతోషముతో ప్రార్థించేవాడు (ఫిలిప్పీ 1:4)

పౌలు జైలులో గడిపేటప్పుడు తనను గూర్చి ఎప్పుడూ విచారించేవాడు కాదు. తాను జైలులో గడిపిన సమయాన్ని గూర్చి మాట్లాడుతూ, ఆ సమయము దేవునిని స్తుతించే సమయముగా పేర్కొనెను. చెరసాలలో ఉన్నప్పుడు అధికారులకు, ఇతరులకు సువార్తను ప్రకటించేవాడు. బైబిలు సత్యమే శుభవార్తయైయుందని నిరూపించేవాడు. పౌలును త్వరలో న్యాయస్థానము యెదుట నిలువబెట్టే సమయము ఆసన్నమైనది. అట్టి సమయములో కూడా తనను గూర్చి ఆలోచించుకొనేవాడు కాదు గాని, చెరసాలలో ఉన్న సైనికులకు, వారిని దర్శించుటకు వచ్చిన వారికి సువార్తను ప్రకటించుటకు తన సమయమును వినియోగించేవాడు. జైలు నుండి ఎప్పుడు విడుదల కలుగునని తలంచలేదు. మరికొంత కాలము జీవించాలి లేక ఎప్పుడు మరణించుదునో అని ఆందోళన చెందేవాడు కాదు. పౌలు ఆరంభించిన ఆ సత్క్రియను దేవుడు ముగింపుకు నడుపునని పౌలు నమ్మాడు (ఫిలిప్పీ 1:6)

**సోమవారం** **జనవరి 5**

## పౌలు యొక్క ప్రార్థన (ఫిలిప్పీ 1:9-11)

**ఫిలిప్పీ 1:9-11లోని పౌలు యొక్క ప్రార్థనను చదువుడి. దేనినిమిత్తమై పౌలు ప్రార్థించాడు? ఏ పెద్ద విషయాలను గూర్చి ప్రార్థించాడు? ప్రార్థనను గూర్చి మీ జవాబులు మీకేమి చెప్పుచున్నవి?**

పౌలు చేసిన ప్రార్థన గ్రీకు భాషలో 43 మాటల పొడవైనది. అయితే ఈ కొద్ది మాటలలోనే తన అవసరాలను గూర్చి, కోరికలనుగూర్చి మనకు వివరించాడు. పౌలు ప్రేమ, జ్ఞానము, అర్ధము చేసుకునే వివేకము, నీతి, నిజాయితి, పవిత్రమైన, కపటములేని హృదయము వంటి అనేక విషయాలతో పాటు, పరిశుద్ధమైన జీవితమును అనుగ్రహించమని ఆయన ప్రార్థించెను. ప్రార్థన తనను గూర్చినదికాదు. యావత్ క్రైస్తవ సంఘము కొరకు, దాని విజయము కొరకు ఆయన ప్రార్థించెను. కొన్ని విషయాలను గూర్చి వివరంగా పరిశీలిద్దాము.

**1.ప్రేమ** : క్రైస్తవ సంఘము చూపించుచున్న ప్రేమ కన్నా ఇంకా ఎక్కువ ప్రేమించాలని పౌలు యొక్క ఉద్దేశము కాదు. క్రైస్తవ సంఘము తన ప్రేమను మరియు జ్ఞానముగల మాటలను ఇంకా విస్తృతముగా పంచుకోవాలని ఆయన ప్రార్థనయైయున్నది. క్రైస్తవ సంఘము

దేవుని యొక్క ఆత్మను కల్గియుండాలని పౌలు కోరిక. దేవునితో సహవాసము చేయుట వలననే మనకు దేవుని ఆత్మ లభించును. బైబిలును పఠించుట ద్వారా దేవుని గూర్చి నేర్చుకొనగలము (ఎఫెసి 1:17; 4:13 మరియు 1 తిమోతి 2:4 చదువుడి).

**2. జ్ఞానముతో కూడిన మాటలు :** మనము మన ప్రేమను అభివృద్ధి పరచుకొని ఇతరులతో మన జ్ఞానయుక్తమైన మాటలు పంచుకున్నపుడు తప్పొప్పులను గ్రహించగలిగే నైపుణ్యత మనకు కల్గును. ఏది న్యాయమో దానిని మనము ఎంచుకొన్నపుడు మనకు పరిశుద్ధమైన హృదయములు, పవిత్రమైన మనస్సులను కలిగియుంటాము" (ఫిలిప్పీ 1:10).

**3. సత్యమునే పలుకుట** : సత్యమును పలికే విషయములో గ్రీకు భాషలో ఉపయోగించిన మాటలు ''సూర్య కాంతితో యుక్తముగా నిర్ణయించుట'' అనే భావమునిచ్చుచున్నది. మన ప్రవర్తన పరిశుద్ధమైనదిగా ఉండాలని ఈ చిహ్నాము సూచిస్తుంది. క్రైస్తవుడు చేసే ప్రతికార్యము సూర్య రశ్మివలె పవిత్రముగా ఉండాలి. –ఎలెన్ జి వైట్, క్రీస్తును ప్రతిబింబించుట. పుట 71. ఇక్కడ ఉదహరించబడిన వాక్య భావమేమి? మనము నీచముగా లేక దొంగతనముగా నడుచుకొనుట లేక బయటకు తెలియకుండా రహస్యముగా ఏ కార్యమును చేయకుండుట అని అర్థము. మన జీవితాలు, ప్రవర్తన నిష్కపటముగాను దానికి విరుద్ధమైనది చెప్పకూడదు. చేయకూడదు. మన బహిరంగ జీవితాలు, రహస్య జీవితాలకు సమానంగా ఉండాలి.

**4. పవిత్రమైన, నిష్కపటమైన హృదయము :** ఇతరులు యేసును నమ్ముటకు కష్టపడిపోయే విధముగా మాట్లాడరాదు. చేయకూడదు.

**5. పవిత్రమైన జీవితమును జీవించుటకు శక్తి :** యేసు లేకుండా పవిత్రముగా జీవించలేము. ఈ భావమును గూర్చి పౌలు రోమీయులకు మరియు గలతీయులకు వ్రాసిన పత్రికలలో వివరించెను. ఫిలిప్పీ 3లో కూడా ఈ భావమును గూర్చి పౌలు మాట్లాడెను.

యేసు తిరిగి వచ్చు పర్యంతము మన ప్రేమ ఏవిధముగా అంతకంతకు అభివృద్ధి పొందును? (ఫిలిప్పీ 1:9) క్రైస్తవ జీవితానికి బైబిలు సత్యము ఎందువలన అంత ప్రాముఖ్యము? (1కొరింథి 13:1–8) చదువుడి.

**మంగళవారం** **జనవరి 6**

## ఆత్మీయ ప్రేమ మరియు జ్ఞానయుక్తమైన మాటలు (ఫిలిప్పీ 1:12-18)

పౌలును చెరసాలలో బంధించారని వినిన ఫిలిప్పీయులు కలత చెందారు. ఎందుకు వారు కలత చెందారో మనము అర్థము చేసుకొనవచ్చును. ఇంతకు పూర్వము వలె పౌలు ఇప్పుడు ప్రయాణములు చేయలేడు. సువార్తను ప్రకటించలేడు. యేసు రక్షకుడనే శుభవర్తమానముతో అతడు యూదులకు బోధించలేడు. యూదయ క్రైస్తవ సంఘములను దర్శించుటను పౌలు ఆపివేసాడు. ఇక నూతన సంఘాలను స్థాపించలేకపోయాడు. పౌలు యొక్క యోగక్షేమాలు తెలుసుకొని ఆయనను ప్రోత్సహించుటకు ఫిలిప్పీయులు ఎపఫ్రొదితును ఆయన యొద్దకు పంపించెను.

**చెరసాలలో బంధింపబడుటను గూర్చి పౌలు యొక్క ఆలోచనలు ఏవిధంగా ఉన్నవి? ఆయనకు ఎదురైన అనుభవములను గూర్చి, పౌలుకు కలిగిన తలంపుల నుండి, భావావేశముల నుండి ఏ గుణపాఠములను నేర్చుకొనగలము? జవాబు కొరకు (ఫిలిప్పీ 1:12-18 చదువుడి).**

ఎపఫ్రోదితు ద్వారా ఫిలిప్పీ సంఘమునకు పౌలు పంపిన వర్తమానమునకై వారు ఆశ్చర్యపడిరి. పౌలుకున్న ఆధ్యాత్మిక అవగాహనను బట్టి చెరసాలలో ఆయన బంధింపబడుట దేవుని నుండి వచ్చిన వరముగా ఆ సమయములో చూడగలిగెను. పౌలు తన పరిచర్యను కొనసాగించకుండా చెరసాల ఆయనను ఆపలేకపోయింది. అందుకే పౌలు ఈవిధముగా చెప్పగలిగెను. "సహోదరులారా, నాకు సంభవించినవి సువార్త మరి ఎక్కువగా ప్రబలమగుటకే సమకూడెనని మీరు తెలిసికొనగోరుచున్నాను" (ఫిలిప్పీ 1:12) దేవుని రాజ్యములో సభ్యులుగా చేరుటకు చెరసాల కావలి కాయు సైనికులకు అదొక గొప్ప అవకాశముగా పౌలు చూచెను తాను చెరసాలలో బంధింపబడుట వలన కావలి కాయువారికి సువార్తను ప్రకటించే భాగ్యము కలిగినదని పౌలు గ్రహించెను. అదే సమయములో పౌలు విశ్వాసుల మధ్య లేనందున, వారు మరింత ఎక్కువగా కష్టపడి సువార్తను ప్రకటించే కార్యక్రమములో పాల్గొన్నారు.

అయితే విచారకరమైన విషయమేమంటే, విశ్వాసులలో కొందరు నాయకులు పౌలు చెరసాలలో ఉన్న సమయములో ఆ ఖాళీ స్థానమును వారు భర్తీ చేసి, ప్రజలలో పలుకుబడి సంపాదించి బలమైన నాయకులుగా చలామణి కావాలని తలంచారు. వారు బోధించే బోధలకు ప్రజలు వారిని అనుసరిస్తారని, వారి ఉనికికి గొప్ప గుర్తింపు సంపాదించుకొనవచ్చని భావించారు. వారి స్వార్థము చాలా విచారకరమైన మాదిరిగా నిలిచినది. విచారమేమంటే వారు క్రైస్తవ సంఘమునకు చెందిన సభ్యులుగా గుర్తింపు పొందినవారు. ఇట్టి వారిని గూర్చి పౌలు కంటె ముందుగానే యిర్మీయా ఈవిధముగా హెచ్చరించెను. హృదయము అన్నిటికంటె మోసకరమైనది. అది ఘోరమైన వ్యాధి కలది. దాని గ్రహింపగలవాడెవడు? (యిర్మీయా 17:9)

ప్రతి ఒక్కరు దుర్మార్గముగా ఉండరు. కొంతమంది క్రైస్తవులు ప్రభువు కొరకు చాలా కష్టించి పని చేసిన వారున్నారు. ఈ పనివారు పౌలును ఎంతగానో ప్రేమించారు గనుక తాను నమ్మిన విశ్వాసం కొరకు, పౌలు ఎదుర్కొనుచున్న శ్రమలను బట్టి ఈ పనివారు, ఇంతకు పూర్వము వెళ్ళుటకు భయపడిన ప్రాంతాలకు కూడా వెళ్ళి సువార్తను ప్రకటించారు. ఒకప్పుడు వారు సువార్తను ప్రకటించుటకు భయపడేవారు. ఇప్పుడు ప్రభువు పరిచర్య చేయుటకు భయపడుట లేదు. ధైర్య సాహసములు కలిగిన ఆ పని వారి వలన శుభవార్తను మరియు యేసును పూర్వము కంటే ఎక్కువ మంది ప్రజలు అంగీకరించిరి.

నీవు విశ్వాసములో బలపడుటకు సాయపడిన పూర్వకాలము నీ చెడు అనుభవములు ఏమిటి? నీవు ఎదుగుటకు ఆ పూర్వనుభవములు ఎట్లు సహాయపడెను? దేవునిని ఇంకా బలముగా నమ్ముటకు ఆ అనుభవము ఎట్లు నీకు సహాయపడినవి.